# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపలేమా !

**(03 డిసెంబర్ "అంతర్జాతీయ దివ్యాంగుల దినం" సందర్భంగా)**

ఒక వ్యక్తి దీర్ఘ-కాలం పాటు శారీరక, మానసిక, మేధో లేదా స్పర్శ బలహీనతలు కలిగి సమాజంలో తమ సామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకోవడంలో విఫలం కావడాన్ని "దివ్యాంగులు, అంగవైకల్యం కల వారు లేదా వికలాంగుల" వర్గంగా చూస్తారు. ప్రపంచవ్యాప్తంగా 16 శాతం జనాభా వికలాంగులుగా జీవితాలను భారంగా గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం దివ్యాంగులు అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఉన్నారని, వీరిలో 46 శాతం వయోవృద్ధులు ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రతి ఐదుగురితో ఒక్క మహిళ, ప్రతి 10 మందిలో ఒక పిల్లాడు అంగవైకల్య వలయంలో చిక్కుకుంటున్నారు. దివ్యాంగుల్లో సగం మందికి వైద్య సదుపాయాలు అందడం లేదని, 70 శాతం మందికి వీల్‌చైర్ అవసరం ఉందని, 90 శాతం మందికి వినికిడి పరికరాలు అందవలసి ఉందని తేలింది. పౌర సమాజంలో దివ్యాంగులు నిరాదరణ, వివక్ష, చిన్న చూపు, చీదరింపు, అగౌరవం లాంటివని ఎదుర్కొంటున్నారు. వీరికి అందవలసిన గుర్తింపు, గౌరవం, మానవ హక్కులు, ఉద్యోగ ఉపాధులు , నాయకత్వ అవకాశాలు అందడం లేదు.

## సమ్మిళిత సుస్థిర భవితకు దివ్యాంగులకు నాయకత్వ బాధ్యతలు:

దివ్యాంగుల సమస్యలను అధ్యయనం చేసిన ఐరాస-డబ్ల్యూహెచ్ఓ ప్రతి ఏట 03 డిసెంబర్‌న ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అంతర్జాత దినం – 2024 థీమ్‌గా "సమ్మిళిత సుస్థిర భవితకు దివ్యాంగులకు నాయకత్వ బాధ్యతలు అప్పగిద్దాం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. సామాన్య జనానికి సమానంగా దివ్యాంగులకు వైద్య ఆరోగ్య సంరక్షణ చర్యలు వేగం పుంజుకోవాలని, ఈ దిశగా ఐరాస పలు సూచనలు, సలహా సహాయాలను అందించడానికి ముందుకు రావడం హర్షదాయకం. వికలాంగులను గౌరవించడం, విద్య అందించడం, సాధికారతను శక్తివంతం చేయడం, మానవ హక్కులను పరిరక్షించడం, దివ్యాంగ విజేతలను సన్మానించడం లాంటివి ఈ వేదికపై చర్చించడం కొనసాగుతున్నది. ప్రపంచ దివ్యాంగుల్లో 56 శాతం మహిళలు, 44 శాతం పురుషులు ఉన్నారు. దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామీణ జనాభా మాత్రమే ఉండడం గమనించారు.

## దివ్యాంగుల్లో విజేతలు :

భారత్‌లో దాదాపు 8 శాతం జనాభా వికాంగులుగా నమోదు అయ్యారు. దివ్యాంగుల్లో 21 రకాల వైకల్యాలు కనిపిస్తాయి. వీటిలో ముఖ్యమైనవిగా దృష్టి దోషం (అంధత్వం, మంద దృష్టి), వినికిడి లోపం (చెవుడు, వినికిడి మందగించడం), మాట్లాడలేక పోవడం (మూగతనం, మాటల్లో స్పష్టత కొరవడడం), నడక లోపం(లిప్రసీ చికిత్స పొందిన వారు, సెరిబ్రల్ పాల్సీ, మరగుజ్జు లోపం, కండరాల లోపం, ఆసిడ్ దాడి బాధితులు), మానసిక వైకల్యం, బహు అంగవైకల్యం, రక్త రుగ్మతలు(హిమోఫిలియా, తలసేమియా, సికిల్ సెల్ రుగ్మత), నరాల బలహీనత (మల్టిపుల్ స్లిరోసిస్, పార్కిన్సన్ వ్యాధి), ఇతర వైకల్యాలు వస్తాయి. దివ్యాంగుల్లో 20 శాతం నడక లోపం, 18.9 శాతం వినికిడి లోపం, 18.8 శాతం దృష్టి దోషం, 5.6 శాతం మానసిక వైకల్యం కలిగిన వారు ఉన్నారు. వైకల్యాన్ని జయించి విజేతలుగా నిలిచిన భారతీయ ప్రముఖుల్లో శాస్త్రీయ నాట్యకారిణి సుధా చంద్రన్ (నడక లోపం), సంగీత దర్శకుడు రవీంద్ర జైన్ (దృష్టి దోషం), టీవీ నిర్వాహకులు రామకృష్ణన్ (నడక లోపం), బ్యాడ్మింటన్ ఆటగాడు గిరీష్ శర్మ (నడక లోపం), క్రికెటర్ ప్రీతి శ్రీనివాసన్ (నడక లోపం), డాక్టర్ సత్యేంద్ర జైన్ (నడక లోపం), టెన్నిస్ క్రీడాకారుడు ప్రభు (నడక లోపం), స్కైడైవర్ విశ్వనాథన్ (నడక లోపం) పర్వతారోహకురాలు అరుణ సిన్హా (నడక లోపం)లాంటి పెద్దలు ఉన్నారు.

వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాలు, ఉత్తమ జీవనశైలి అందించడం, అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, ఉచిత విద్య, సామాజిక భద్రత, డిజిటల్ వనరుల అందుబాటు, సమాచార కల్పన, ఉచిత వైద్యం, దివ్యాంగుల హక్కుల సంరక్షణ, ఉచిత న్యాయ సేవలు, ఉద్యోగాల్లో తగిన రిజర్వేషన్లు లాంటి చేయూతను ఇవ్వడం ప్రభుత్వ పౌర సమాజ సనీస బాధ్యత అని తెలుసు కోవాలి. దివ్యాంగుల్లో ఆనందాల వెలుగులు చూడాలి. వికలాంగుల సేవలు దేశాభివృద్ధికి తోడ్పడాలి. దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శించాలి. మేం ఉన్నామనే భరోసాను ఇవ్వాలి. వికలాంగుల ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేయాలి. వారి వారి సామర్థ్యాలను బట్టి తగు అవకాశాలను కల్పించాలి. దివ్యాంగుల ముఖాలపై నవ్వుల పువ్వులు వికసించా విధం మానవ సమాజం స్పందంచాలి.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# 'వికసిత్ భారత్' దృక్పథానికి అనుగుణంగా ఆధునికీకరణ దిశగా నడవాలని పోలీసులను కోరిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 2:భువనేశ్వర్లో జరిగిన పోలీసు డైరెక్టర్ జనరళ్లు/ఇన్స్పెక్టర్ జనరళ్ల 59వ అఖిల భారత సదస్సులో నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీల్లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

ముగింపు కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు కనబరిచిన ఇంటిలిజెన్స్ బ్యూరో అధికారులకు రాష్ట్రపతి పతకాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందజేశారు. ఈ సదస్సులో భద్రతా సవాళ్లపై జాతీయ, అంతర్జాతీయ కోణాల్లో విస్తృత స్థాయి చర్చలు జరిగాయని తన ముగింపు ప్రసంగంలో పీఎం అన్నారు. ఈ చర్చల నుంచి ఉద్భవించిన ప్రతివ్యూహాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

తన ప్రసంగంలో డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, ఏఐ సాంకేతికత వల్ల ఎదురవుతున్న పెను సమస్యల పట్ల ముఖ్యంగా డీప్ ఫేక్ కారణంగా సామాజిక, కుటుంబ సంబంధాలపై పడుతున్న ప్రభావంపై ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ప్రతిగా కృత్రిమ మేధ, 'ఆకాంక్షాత్మక భారత్'ల ఏఐ రెట్టింపు శక్తిని ఉపయోగించుకోవడం ద్వారా ఈ సవాళ్లను అవకాశాలుగా మలుచుకొని పరిష్కరించాలని పోలీసు నాయకత్వానికి సూచించారు.

స్మార్ట్ పోలీసింగ్ మంత్రాన్ని విస్తరించిన ప్రధాని, పోలీసుల పనితీరు వ్యూహాత్మకంగా, సూక్ష్మంగా, సమయానుకూలంగా, విశ్వసనీయంగా, పారదర్శకంగా ఉండాలని పిలుపునిచ్చారు.

పట్టణ ప్రాంత పోలీసింగ్‌లో చేపట్టిన కార్యక్రమాలను మెచ్చుకుంటూ, వాటిని క్రోడీకరించి 100 నగరాల్లో పూర్తిగా అమలు చేయాలని సూచించారు. కానిస్టేబుళ్లపై పని ఒత్తిడి తగ్గించడానికి సాంకేతికతను ఉపయోగించుకోవాలని, వనరుల కేటాయింపునకు పోలీస్ స్టేషన్ ప్రధాన కేంద్ర బిందువుగా మారాలని సూచించారు.

కీలకమైన సమస్యలను పరిష్కరించడంలో హ్యాకథాన్‌లు సాధించిన విజయాన్ని చర్చిస్తూ, నేషనల్ పోలీస్ హ్యాకథాన్ను నిర్వహించే దిశగా సమాలోచనలు జరపాలని ప్రధానమంత్రి సూచించారు. అలాగే ఓడరేవుల భద్రతపై ప్రధాన దృష్టి సారించి దానికోసం భవిష్యత్ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరాన్ని ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు.

హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన అసమానమైన సేవలను ప్రధాని గుర్తు చేసుకున్నారు. వచ్చే ఏడాది సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా హోంమంత్రిత్వ శాఖ నుంచి పోలీసు స్టేషన్ వరకు మొత్తం భద్రతా వ్యవస్థలో పోలీసు స్థాయిని, వృత్తి నైపుణ్యాన్ని, సామర్థ్యాలను మెరుగుపరిచేలా ఏదో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించడం ద్వారా ఆయనకు నివాళులు అర్పించాలని సూచించారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా పోలీసులు ఆధునికీకరణ దిశగా నడిచి, తమను తాము తీర్చిదిద్దుకోవాలని కోరారు.

సదస్సులో భాగంగా, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, వామపక్ష తీవ్రవాదం, సైబర్ నేరాలు, ఆర్థిక భద్రత, వలసలు, తీరప్రాంత భ్రదత, మాదక ద్రవ్యాల అక్రమరవాణా సహా ఇప్పటికే ఉన్న, కొత్తగా పుట్టుకొస్తున్న భద్రతాపరమైన సవాళ్లపై విస్తృత చర్చలు జరిగాయి. బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వెంట ఎదురవుతున్న భద్రతా సమస్యలు, పట్టణ పోలీసింగ్, హానికరమైన పరిస్థితులను ఎదుర్కోవడానికి పాటించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై సైతం చర్చించారు. అలాగే ఇటీవలే అమల్లోకి వచ్చిన ప్రధాన క్రిమినల్ చట్టాలు, కార్యక్రమాలు, పోలీసింగ్‌లో అమలు పరచాల్సిన ఉత్తమ పద్ధతులతో పాటు పొరుగుదేశాల భద్రతాపరిస్థితులపై చర్చలు జరిగాయి. ఈ సమయంలో ప్రధానమంత్రి తన విలువైన ఆలోచనలను, భవిష్యత్తుకు ప్రణాళికను అందించారు.

ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి, ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శి, జాతీయ భద్రతా సలహాదారు, హోం శాఖ సహాయ మంత్రి, కేంద్ర హోం శాఖ కార్యదర్శి హాజరయ్యారు. హైబ్రిడ్ విధానంలో జరిగిన ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల డీజీపీలు, ఐజీపీలు, సీఏపీఎఫ్/సీపీవో ప్రధానాధికారులు వ్యక్తిగతంగా హాజరవగా, వివిధ ర్యాంకులకు చెందిన 750 మంది అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# వామ్! ఢిల్లీలో మెరిసిన మాంగా, యానిమీ, వెబ్ టూన్ ప్రతిభ

తిరుపతి, డిసెంబర్ 2:సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ సహకారంతో మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ ఆఫ్ ఇండియా (ఎంఈఏఐ) వామ్! (వేవ్స్ యానిమీ అండ్ మాంగా పోటీలు) ను విజయవంతంగా నిర్వహించింది. నవంబర్ 30న ఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. తాజాగా జరిగిన వామ్! భారత్‌లోని మాంగా, యానిమీ, వెబ్‌టూన్ సృష్టికర్తల సృజనాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఉత్సాహవంతులైన ప్రేక్షకులను అలరించింది.

గౌహతి, కోల్‌కతా, భువనేశ్వర్, వారణాసిలో సాధించిన విజయం ఆధారంగా ఢిల్లీలో జరిగిన వామ్!లో మాంగా (జపనీస్ శైలి కామిక్స్), వెబ్ టూన్ (డిజిటల్ కామిక్స్), యానిమీ (జపనీస్ శైలి యానిమేషన్) తదితర విభాగాల్లో 199 మంది పాల్గొన్నారు. అందరూ మెచ్చే యానిమీ, గేమింగ్ పాత్రలకు జీవం పోసే 28 మంది కాన్‌ప్లే, వాయిస్ యాక్టింగ్ కళాకారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వియత్నాం నటి, దర్శకురాలు, నిర్మాత వై తూ హుయెన్, అమెరికన్-వియత్నామీస్ నిర్మాత, నటి జాక్వెలిన్ తావో న్యూయెన్, మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ సుశీల్ కుమార్ భాసిన్, ఉపాధ్యక్షుడు శ్రీ కమల్ పహుజా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వై తు హుయెన్ మాట్లాడుతూ నూతనంగా వెలుగులోకి వస్తున్న భారతీయ ప్రతిభను ప్రశంసించారు. అలాగే త్వరలో విడుదల కాబోతున్న తన సినిమా ఎ ఫ్రాజైల్ ఫ్లవర్ గురించి వివరాలను ఉత్సాహంగా పంచుకున్నారు. ఈ సినిమాను స్థిరత్వం, స్వీయ ఆవిష్కరణలను ప్రదర్శించే శక్తిమంతమైన కథని, లోతైన భావోద్వేగాలతో, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో నిండి ఉంటుందని వివరించారు.

ఈ రోజు జరిగిన కార్యక్రమాల్లో కాస్‌ప్లే పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దీనిలో పాల్గొన్నవారు సృజనాత్మ కంగా, తాము మెచ్చే యానిమీ, గేమింగ్ పాత్రల యథాతథ వేషధారణలో అలరించారు. వా యిస్ యాక్టింగ్ పోటీల్లో నైపుణ్యం కలిగిన 14 మంది పోటీదారులు సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భారత దేశంలో పెరుగుతున్న కళల నైపుణ్యాన్ని ప్రదర్శించింది.

ఈ కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని జోడిస్తూ, వైభవీ స్టూడియోస్ అభివృద్ధి చేస్తున్న భారతదేశ మొట్టమొదటి యానిమీ ట్రయో స్నీక్ పీక్‌ను ప్రదర్శించారు. ఇది ప్రేక్షకుల్లో స్ఫూర్తిని కలిగిం చింది. ఆశ్చర్యాన్ని రేకెత్తించింది.

విజేతలకు బీసీ – ఎ, ఎఎ, ఎఎఎ, ఎన్ఎంసీ పీఎ నుంచి ఓఎస్‌డీ (బీసీ) వరకు బాధ్యత వహిస్తున్న ఓఎస్‌డీ (బీసీ) శ్రీ అనుభవ్ సింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ గుర్మీత్ సింగ్ బహుమతులు అందించారు. గెలుపొందినవారి విజయానికి గుర్తింపుగా వాకామ్ నుంచి నగదు బహుమతులు, పెన్ టాబ్లెట్లు, ఫాబెర్ క్యాసెల్ నుంచి హ్యాంపర్స్, ట్రయో అధికారిక ఉత్పత్తులను అందుకున్నారు.

# స్థానికులకు దర్శన టోకెన్లు జారీ



తిరుపతి, డిసెంబర్ 2:తొలి టీటీడీ బోర్డు సమావేశంలో స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని తీర్మానం చేసిన మేరకు సోమవారం తిరుమల బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులుతో కలిసి తిరుమల స్థానికులకు దర్శన టోకెన్ల జారీని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్ధరించేందుకు తొలి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. శ్రీవేంకటేశ్వరుని దర్శనం చేసుకునే అవకాశం కల్పించడం పట్ల స్థానికులు ఎనలేని సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. అనంతరం అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ తిరుమల, తిరుపతి రూరల్, అర్బన్, రేణిగుంట, చంద్రగిరి స్థానికులకు దర్శన కోటా ఖరారు చేసేందుకు టీటీడీ అధికారులు తీవ్ర కసరత్తు చేశారన్నారు. సామాన్య భక్తులు, ప్రత్యేక ప్రవేశ దర్శన కోటాకు ఎలాంటి అంతరాయం కలగకుండా స్థానికుల దర్శన కోటా పునరుద్ధరించామని చెప్పారు.

# చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ .. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై చర్చ

**–ఢిల్లీ టూర్ విశేషాలు వివరించిన ఉప ముఖ్యమంత్రి**
**–రాజ్యసభ సభ్యుల ఎన్నికపై సుదీర్ఘ చర్చ**
**–కాకినాడ పోర్ట్ సందర్శనను వివరించిన పవన్**
**–అక్రమాలకు అడ్డా పోర్ట్ మారిందంటూ వివరణ**
**–సోషల్ మీడియా అరెస్ట్ లపై ప్రస్తావన**

అమరావతి, డిసెంబర్ 2:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సిఎం నివాసానికి చేరుకున్న పవన్ ను చంద్రబాబు సాదరపూర్వకంగా ఆహ్వానించారు..



అనంతరం వీరిద్దరూ పలు అంశాలపై చర్చలు జరిపారు.

ఇటీవల తాను ఢిల్లీలో జరిపిన పర్యటన వివరాలను చంద్రబాబుకు పవన్ వివరించారు.. కేంద్రం నుంచి అధిక నిధులు తెచ్చేందుకు తాను వివిధ మంత్రులతో జరిపిన చర్చలను ప్రస్తావించారు. ఇదే సందర్భంగా రాజ్యసభ సభ్యుల ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు.. బిజెపి ప్రతిపాదనను పవన్ ముందు చంద్రబాబు ఉంచారు.. మూడు స్థానాల అభ్యర్థుల ఎంపిక పై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఇక ఇటీవల కాకినాడ పర్యటన విశేషాలను పవన్ ముఖ్యమంత్రికి వివరించారు.. కాకినాడ పోర్టు అక్రమ రేషన్ బియ్యం తరలింపునకు అడ్డాగా మారిందన్నారు. పోర్టులపై రాష్ట్ర నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా అక్కడ అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు పవన్. రేషన్ బియ్యం విదేశాలకు తరలించే కుంభకోణంలో చాలా మంది పెద్దలున్నారని చెప్పుకొచ్చారు. దీనిపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక వచ్చిన అనంతరం ఒక నిర్ణయం తీసుకుందామని చంద్రబాబు పవన్ కు చెప్పినట్లు సమాచారం .

ఇటీవల సోషల్ మీడియా కేసులపై పోలీసులు తీసుకుంటున్న చర్యలపై ఇరువురు నేతలు చర్చించారు. దీనిపై మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఇటు చంద్రబాబు, అటు పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

కాగా రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని ఒక రోజు ముందే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 4న ఈ భేటీ జరగాలి. తాజాగా మంగళవారం జరపాలని నిర్ణయించారు.

# ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి

**–బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**



హైదరాబాద్ డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); రాష్ట్రంలో బీసీలకు 74 శాతం మార్కులు రాగా ఈ డబ్ల్యూ కోటాలో 50 మార్కులు వచ్చిన అగ్రకులాల వారికి ఉద్యోగాలు వచ్చాయని దీనివల్ల బడుగు బలహీన వర్గాల నిరుద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాన్ గౌడ్ పేర్కొన్నారు... ఈ నేపథ్యంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పూర్ణ సమీక్షించాలి అవసరమైతే ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.....రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య కొట్లాట కాదు, రెండు కులాల మధ్య కొట్లాట అని విద్యార్థి లోకాన్ని చైతన్యపరచడానికి విద్యార్థుల మహా గర్జన నిర్వహించినట్లు హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది...... రాష్ట్రంలో వెలమలు, రెడ్లు పరిపాలన కోసం కాకుండా అధికారం కోసం పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు..... నేడు రెడ్డిల నుండి వెలమలు అధికారం కోసం కొట్లాడుతున్నట్లు స్పష్టమవుతోందని ఆయన వివరించారు.. రాష్ట్రంలో రెడ్డిల వెలమల పరిపాలనకు జీతం పాడడానికి బడుగురాజ్యం తీసుకురావడం కోసం బీసీ మహా గర్జన నిర్వహిస్తామని ఆయన తెలిపారు... జనవరిలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి దీక్షలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.... కేంద్ర ప్రభుత్వము గత బిహారీస్ ప్రభుత్వము దొడ్డి దారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకువచ్చిందని దీనివల్ల బిసి విద్యార్థులకు ఒక ఉద్యోగం కూడా రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

# బీసీ డెడికేషన్ కమిటీ చైర్మన్ గా బూసాని చంద్రశేఖర్.

**–బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

సంగారెడ్డి డిసెంబర్ 02( నేటి నిజం ప్రతినిది ) స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని బిసి డేడికేటెడ్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మెదక్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి బీసీ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఇతర కుల సంఘాల నాయకుల ఫిర్యాదులను వినతులను బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ స్వీకరించారు.

జిల్లాలో బీసీ ల స్థితిగతులను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వివిధ కుల సంఘాల నుండి విజ్ఞప్తులు, వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వివిధ కుల సంఘాల నాయకులు 24 వినతులను అందజేశారు.

జనాభా ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పూర్తిస్థాయిలో జనాభా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించ నున్నట్లు కమిషన్ చైర్మన్ తెలిపారు.

# బడికి వెళ్లమంటే.. విద్యార్థి ఆత్మహత్య

అమరావతి, డిసెంబర్ 2:తలిదండ్రులు మందలించారని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం యల్.బండ గ్రామంలో చోటు చేసుకుంది. ఎల్ బండ గ్రామం చెందిన శేఖర్ అనే వ్యక్తి కుమారుడు ఎల్లకృష్ణ (12) స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నాడు.అయితే గత 5రోజుల నుంచి స్కూలుకు విద్యార్థి వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన ఎల్లకృష్ణ ఇవాళ ఉదయం పురుగుమందు తాగాడు.

శ్రీ కొమట్టాజు వెంకట మోహనరావు, పద్మావతీదేవి గార్ల స్మారకంగా
విశాలాక్షి సాహిత్య మాస పత్రిక
మినీ హాస్యకథల పోటీ నిర్వహిస్తోంది
రూ. 15,000/-ల బహుమతులు
ఒక్కో కథకు రూ.1,000/- చొప్పున 15 కథలకు బహుమతులు
● మూసపోసిన, తిరగరాసిన కథలు కాకుండా అందరినీ ఆకట్టుకొనే నూతన ఒరవడిలో ఉండే కథలకు ప్రాధాన్యత
● డి.టి.పి. అయితే 2 పేజీలు, చేతివ్రాతలో 3 పేజీలు మించరాదు మంచికథలకు నిడివి విషయంలో కాస్త వెసులుబాటు ఉంటుంది
● ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి
● హామీపత్రం మీద మాత్రమే రచయితల పేర్లు, ఫోన్ నంబర్లు ఉండాలి - కథల మీద రచయితల పేర్లు ఉండరాదు - జిరాక్స్ ప్రతులను పంపరాదు
● ఈ-మెయిల్, వాట్సాప్‌లలో కథలు పంపితే స్వీకరించబడవు - పోస్ట్ లేదా కొరియర్ ద్వారానే పంపాలి
ఇతర దేశాల వారికి మాత్రమే ఈ-మెయిల్‌లో కథలు పంపేందుకు అనుమతి
● బహుమతి పొందిన, సాధారణ ప్రచురణకి స్వీకరించిన కథలు 'విశాలాక్షి' పత్రికలో ప్రచురించటం జరుగుతుంది
● బహుమతి ప్రదానం జనవరి / ఫిబ్రవరిలో జరిగే 'విశాలాక్షి వార్షికోత్సవ సభ' లో చిరుసత్కారంతో జరుగుతుంది
కథలు మాకు చేరవలసిన చివరి తేది: 15-12-2024
రచనలు పంపవలసిన చిరునామా
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 9440529785
ANVESHI ARTs 9000929886

ఆహ్వానం
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక
సంయుక్త ఆధ్వర్యంలో
అసిపె
వనపట్ల సుబ్బయ్య
దీర్ఘకావ్యం పరిచయ సభ
సభాధ్యక్షులు : పి.వహీద్‌ఖాన్ కవి, కథకులు
అతిథులు :
గోరటి వెంకన్న శాసన మండలి సభ్యులు, ప్రజాకవి
జూలూరు గౌరిశంకర్ మాజి అధ్యక్షులు, తెలంగాణ సాహితి అకాడమీ
గుంటూరు లక్ష్మీనరసయ్య ప్రముఖ కవి, విమర్శకులు
ఎస్. రఘు అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం
యాకూబ్ హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు
సంగిశెట్టి శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర పరిశోధకులు
సీతారాం కాళోజీ అవార్డు గ్రహీత
కోట్ల వెంకటేశ్వర రెడ్డి కాళోజీ అవార్డు గ్రహీత
ఉప్పల బాలరాజు తహశిల్దార్ రిటైర్డ్, న్యాయవాది
వనపట్ల సుబ్బయ్య రచయిత
ఆత్మీయ స్పందనలు :
నాగవరం బాల్‌రాం ప్రముఖ కవి
కోడెపాక కుమారస్వామి రచయిత, కాలమిస్ట్
సూర్యపల్లి శ్రీనివాస్ రచయిత, కాలమిస్ట్
నారు పొలిటికల్ కార్టునిస్టు
కందికొండ మోహన్ గౌరవాధ్యక్షులు నె.సా.సా.వేదిక
నిర్వహణ :
కల్వకోల్ మద్దిలేటి, ముచ్చర్ల దినకర్, ఎదిరెపల్లి కాశన్న
ఆమ్‌గోత్ వెంకట్‌పవార్, నీరటి బాలీశ్వర్, మహమ్మద్ ఖాజా
నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక నాగర్ కర్నూల్
NELAPODUPU SAHITYA SAMSKRUTHIKA VEDIKA, Nagarkurnool.
(Regd No. 288/2019)


03
డిసెంబర్ 2024
మంగళవారం
మధ్యాహ్నం 2-00 గం.లకు
రవీంద్రభారతి
కాన్ఫరెన్స్ హాల్
హైదరాబాద్
అందరికి ఆహ్వానం
తప్పకుండా రండి!
నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్రమ కేసు నమోదుపై న్యాయవాదుల విధుల బహిష్కరణ



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 2: (నేటినిజం ప్రతినిధి): కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న నక్క దివాకర్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పెల్లి పోలీస్ స్టేషన్లో అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం వేములవాడ కోర్టు విధులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై అక్రమ కేసుల నమోదు పరిపాటిగా మారిపోయిందని, కేసు నమోదు చేసే క్రమంలో విచారణ చేయాల్సిన పోలీసు అధికారులు విచారణ చేయకుండా ప్రాక్టీస్ న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడం దారుణమని, వెంటనే అక్రమ కేసును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, పొత్తూరి అనిల్ కుమార్, జంగం అంజయ్య, పిల్లి మధు, నాగుల సంపత్, పార్లపెల్లి అంజయ్య, గడ్డం సత్యనారాయణ రెడ్డి, పంపరి శంకరయ్య, గజ్జె మనోహర్, పారవెల్లి శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రేగుల రాజు కుమార్, కతుబండ నర్సింగ రావు, మహేష్, రాజశేఖర్, మల్లేష్, శ్రీకాంత్, సుజాత, అన్నపూర్ణ తదితరులున్నారు.

# ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం .. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

హైదరాబాద్, డిసెంబర్ 2:కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు.

డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100 శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని ఆదేశించారు.

సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తునామన్నారు.సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లతో 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాల లో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలన్నారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు.

# కాంగ్రెస్ మోసం పై గర్జించిన మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు

## -కొత్తగట్టు నుండి అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ
## -ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు......

కరీంనగర్, డిసెంబర్ 2:(నేటినిజం ప్రతినిధి) కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు, వాగ్దానాలు ఇచ్చి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మానకొండూర్ నియోజకవర్గ బిజెపి శ్రేణులు ఆందోళన బాటపట్టారు. సోమవారం రోజున శంకరపట్నం మండలం కొత్తగట్టు, తాడికల్ ,గట్టుదుద్దనపల్లి, చెంజర్ల , మానకొండూర్, ముంజంపల్లి, పోరండ్ల, మన్నెంపెల్లి, ఇందిరానగర్ రామకృష్ణకాలనీ, తిమ్మాపూర్, మహాత్మా నగర్ , ఎల్ ఎండి కాలనీ మీదుగా అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ఆయా గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాహన ర్యాలీని కొనసాగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేదిలేదని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి,మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేదా మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వేంకట్ రెడ్డి . బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు అలువెలి సమ్మిరెడ్డి, బొంతల కల్యాణ్ చంద్ర, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, ఏలేటి చంద్రరెడ్డి , శంకరపట్నం, మనకొండూర్ ,గన్నేరువరం బెజ్జంకి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్,రాపాక ప్రవీణ్,నగునూరి శంకర్, కోలి పాక రాజు, నాయకులు దసరపు నరేందర్, కత్తి ప్రభాకర్ ,గొట్టే ముక్కల తిరుపతిరెడ్డి ,సొన్నకుల శ్రీనివాస్, బోణాల మోహన్ ,ఎర్రోజు లక్మన్ కోటా శ్రవణ్ రెడ్డి, కనుకం సాగర్, బీజిలి సారయ్య ,ప్రదీప్, పల్లె శివారెడ్డి ,అడప రవి, చిగురు శ్రీనివాస్, రాసమల శ్రీనివాస్, బోడ తిరుపతిరెడ్డి.,దాసరి సంపత్, బొజ్జా సాయి ప్రకాష్, పుదారి రమణ తదితరులు పాల్గొన్నారు



# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 2: (నేటినిజం ప్రతినిధి): ప్రజల వద్ద నుండి



పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూబాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.

భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# వెంటనే దర్యాప్తు చేయండి.. పవన్ కల్యాణ్‌కు షర్మిల రిక్వెస్ట్

అమరావతి, డిసెంబర్ 2:రాష్ట్రంలో PDS రైస్ విదేశాలకు తరలించడం పెద్ద మాఫియా అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఇదో జాతీయ స్థాయి కుంభకోణమని పేర్కొన్నారు. పేదల పొట్టకొట్టి 48 వేల కోట్ల రూపాయల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేసిన దోపిడీ అని విమర్శించారు. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు.. రేషన్ బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందని ఆరోపించారు.. కింద నుంచి ఉన్నత స్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉందని. ఎవరికి దక్కాల్సిన వాట వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్ళుమూసుకుందని అన్నారు.

గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయ్యిందంటే మన చెక్ పోస్టుల పని తీరు ఏంటో అంచనా వేయొచ్చని షర్మిల విమర్శించారు. ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చని మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని పట్టేందుకు మీరు బోట్లు వేసుకొని సముద్రంలో హడావిడి చేయడం కాదు.. నిజాలు నిగ్గు తేల్చండి అని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా పోర్టు దాకా ఎలా చేరుతుంది మూడేళ్లలో 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు దీని వెనకున్న బియ్యం దొంగలెవరు రూ.48 వేల కోట్లు ఎవరెవరు తిన్నారు

అప్పటి ప్రభుత్వ పెద్దలకు బియ్యం మాఫియాతో సంబంధాలు ఉన్నాయా తీగ లాగితే వెనకున్న డొంక ఎక్కడ మిల్లర్ల చేతివాటం ఉందా రేషన్ డీలర్ల మాయాజాలమా అనునిత్యం తనిఖీల సంగతి ఏంటి అని షర్మిల ప్రశ్నించారు. వీటిపై నిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

PDS బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలని.. లేదా కేంద్ర దర్యాప్తు సంస్థ అఃఎతో విచారణ జరిపించాలని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణమ్మ అని.. ధాన్యాగారానికి భాండాగారం అని అన్నారు. ప్రపంచానికి అన్నం పెట్టే మన రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారని మండిపడ్డారు. ఆరుగాలం కష్టించి పడించే రైతుకు దక్కేది కన్నీళ్లు అయితే బియ్యం అక్రమార్కులకు దక్కుతున్నవి కాసులు అని విమర్శించారు. ఇది మన రాష్ట్ర దుస్థితి అని వాపోయారు.

# గురుకులాల నిండా సమస్యలే..

## -విద్యారంగంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదు..బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 2:12 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు తన ప్రభను కోల్పోతున్నాయి. సరిపడా వసతులేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సదుద్దేశంతో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి.. అవసరమైన నిధులను విడు దల చేసి, వాటి అభ్యున్నతికి కృషి చేస్తే.. ప్రస్తుత రేవంత్ సర్కార్లో వాటి మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని.. ఇందుకు రాష్ట్రంలోని గురుకులాల్లో జరుగుతున్న ఘటనలే నిదర్శనమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.

రంగారెడ్డి, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం ప్రవీణ్‌కుమార్ బృందం హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు రెసిడెన్షియల్ హాస్టళ్లను సందర్శించింది. విద్యార్థులకు అందుతున్న భోజనం, అక్కడి వసతులు, సౌకర్యాలను చూసి ఆవేదన వ్యక్తం చేసింది. విద్యార్థులు తమ సమస్యలను వారికి వివరించారు. పురుగుల అన్నం తినలేకపోతున్నామని, సబ్బులు, షాంపులు ఇవ్వడంలేదని, సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి అరకొరగా వస్తున్న నిధులతో కుళ్లిన కూరగాయలతో తమకు నాసిరకం భోజనం పెడుతున్నారని.. ఆ అన్నం తిని రోగాల బారిన పడుతున్నామని బోరున విలపించారు.

ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రేవంత్ సర్కారు వచ్చినప్పటి నుంచి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని.. కనీసం వారికి నాణ్యమైన భోజనం అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నదని మండిపడ్డారు. విద్యారంగంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేకపోవడం.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల పరిస్థితి అత్యంత బాధాకరంగా ఉన్నదన్నారు. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను బీఆర్ఎస్ పార్టీ ఎక్కడికక్కడ వెలుగులోకి తీసుకొస్తుంటే..సీఎం రేవంత్ మాత్రం మంత్రులతో అసత్య ఆరోపణలు చేయిస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. హాస్టళ్ల సమస్యలను రాజకీయ కోణంలో చూడొద్దని.. సమస్య మూలాలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు.

గురుకులాల్లో లెక్చరర్లు సరిగా ?గలేరని అనేక చోట్ల భవనాలే లేవని.. మరుగుదొడ్లు, మూత్రశాలల్లేక విద్యార్థులు సతమతమవుతున్నారన్నారు. బెడ్లు లేక,



కప్పుకొనేందుకు దుప్పట్లు కూడా ఇవ్వలేదన్నారు. నేటికీ స్పోర్ట్స్ మెటీరియల్ లేక విద్యార్థులు క్రీడల్లో వెనుకబడి పోయారన్నారు. హయత్‌నగర్‌లోని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, శేరిగూడలోని రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, ఇబ్రహీంపట్నం నల్లకంచలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలను బీఆర్ఎస్ బృందం పరిశీలించింది. ఇందులో గెల్లు శ్రీనివాస్, ఎర్రొళ్ల శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్‌కుమార్, మాజీ ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్, రాజు, అరవింద్, ప్రవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్

ముంబై డిసెంబర్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరనేది తెలిపోయింది. దేవేంద్ర ఫడ్నవిస్ తదుపరి ముఖ్యమంత్రి అని బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సుధీర్ ముంగటివార్ ప్రకటించారు. అయితే, ఇది తన అభిప్రాయంగా ఆయన చెప్పారు. బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని, బీజేపీ నుంచి ఎలాంటి ఆశ్చర్యకరమైన నిర్ణయం ఉండదని పరోక్షంగా ఫడ్నవీస్‌నే అధికారికంగా సీఎంగా ప్రకటిస్తారనే సంకేతాలిచ్చారు. ఫడ్నవిస్‌ను సీఎంగా నిర్ణయించే విషయంలో షిండేకు ఎలాంటి కోపం లేదని కూడా ముంగటివార్ చెప్పారు. "ఒక శాఖకు సంబంధించి సొంత డిమాండ్లు ఉంటే దాని అర్థం కోపంగా ఉన్నట్టు కాదు. షిండేకు తగిన గౌరవం ఉంటుంది. ఆయన కూడా ప్రభుత్వంలో పాలుపంచుకుంటారని అనుకుంటున్నాను" అని అన్నారు. డిసెంబర్ 5న ముంబైలో కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారం భారీ స్థాయిలో ఉంటుందని చెప్పారు.కాగా, మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ పేరు ఖరారైందని, లెజిస్లేచర్ పార్టీ నేతను ఎన్నుకునేందుకు డిసెంబర్ 2 లేదా 3వ తేదీన సమావేశం ఉంటుందని మరో బీజేపీ నేత తెలిపారు. కొత్త ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో బీజేపీ నిర్ణయానికి తన మద్దతు ఉంటుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి షిండే సైతం ఇప్పటికే ప్రకటించారు.


**BEFORE THE COMMISIONER FOR EMPLOYEES COMPENSATION & ASST COMMISSIONER OF LABOUR — IV, TWIN CITIES T.ANJAIAH BHAVAN,RTC X ROADS, AT:HYDERABAD. W.C.NO.147 OF 2022**

BETWEEN:
Vhinthala Lakshmi and others.
..Appellant
AND
Karnam Lkshmi and Others.
...Opposite Parties
To,
1.Karanam Lakshmi,W/o.Krishna,Occ:Owner of Crime Vehicle ,R/o. H.No.13-208,Donkada Colony, Aganampudi, Pedamdak,Gajuwaka, Vishakapatnam
..Opposite Parties

Please take notice that the above named applicant filed W.C. against you and others for compensation praying that the Hon'Ble court for grant of compensation in favour of the petitioners.The Hon'Ble court posted the above case on **11-12-2024** at 3 P.M. for your appearance either in person or through an advocate failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
Krishna Kumar,
Advocate
Malakpeta,Hyderabad.


# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్


మెదక్, డిసెంబర్ 2: సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్లు గ్రామంలో ముఖ్యమంత్రి గారి పర్యటనకు వెళ్లి జిల్లా పాలన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ నగేష్ ,మెదక్ జిల్లా తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో మెదక్ మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజు చిన్న శంకరం పేట మండల కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించుకుని బైక్ పై ప్రయాణం చేస్తుండగా బైకు అదుపుతప్పి రోడ్డుపై పడడం జరిగింది. అదే సమయంలో మెదక్ వైపు వస్తున్న జిల్లా పాలన అధికారులు ప్రమాద దృశ్యాన్ని చూసి వాహనాలను ఆపి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిమిత్తం వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు .జిల్లా పాలనాధికారులు చూపించిన మానవతా దృక్పథానికి ప్రజలు హర్షిస్తున్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను ధరఖాస్తుల స్వీకరణ

మెదక్, డిసెంబర్ 2:జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యలపై వచ్చిన వచ్చిన ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను డిఆర్ఓ భుజంగరావు స్వీకరించారు. జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి ప్రజల నుండి పించన్ -04, ధరణి-37, ఇందిరమ్మ ఇండ్లు,-02ఇతర సమస్యలు-29 మొత్తం -72 దరఖాస్తులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని పరిష్కారం కాని అంశాన్ని క్షుణ్ణంగా వివరించి ప్రజావాణి పై ప్రజలకు నమ్మకం ఏర్పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.









Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.